ప్రొద్దు పొడువని రాత్రి

గడియారం నాలుగు కొట్టింది. ప్రొద్దు గ్రుంకుతూంది. రాత్రి పడుతున్నది. తెల్లవారుతున్నది. మళ్ళీ మధ్యాహ్నమవుతున్నది. యిలాగ సాయంత్రం - రాత్రి - ప్రొద్దున్న - మళ్ళీ మధ్యాహ్నము విసుగు విరామం లేకుండా ఒకటి తరువాత ఒకటి గడిచిపోతున్నాయి. కానీ నా జీవితంలో మాత్రం ఎలాంటి మార్పూ కనిపించటం లేదు. ప్రతిరోజూ ఏదో ఒకవిధంగా ప్రొద్దు పుచ్చుకోవటం అమిత భారంగా వుంది. ప్రొద్దున్న లేచిన దగ్గరనుంచీ తెల్లవారే వరకూ ఆలోచనలతోనూ, నిట్టూర్పులు నిస్పృహలతోనూ చైతన్యహీనంగా గడిచిపోతున్నది కాలం. ఆనందం కోసం వెతుక్కోవలసివస్తున్నది.

గడియారం ఏ కొట్టింది. ఏమీ తోచటం లేదు. యింట్లో కూడా ఎవరూ లేరు. అత్తయ్య నాలుగు కాకుండానే పురాణానికి వెళ్ళిపోతుంది...భర్త జాడ తెలుసుకోటం కష్టసాధ్యం. ఎక్కడికి వెళ్ళారో, ఎపుడు వస్తారో తెలుసుకోలేని విషయం. ఎల్లప్పుడూ హృదయాన్ని కలకవేసే విషయం.

దొడ్డి పక్కనుంచి చల్లని వాయువులు వీస్తున్నాయి. చంద్రకాంతలు పసుపు ఒలకపోసినట్లు విరపూశాయి. ఇరుకు సందులో జాజి, పూలవాసన లేని ఉల్లాసం కలుగచేస్తూంది. మెల్లిగా దొడ్లోకి వెళ్ళి నూతి పళ్లెముమీద నుంచుని లక్ష్మీవాళ్ళ దొడ్లోకి చూశాను. లక్ష్మి అపుడే స్కూలు నుంచి వచ్చినట్టుంది - కాళ్ళు కడుక్కుంటోంది. "లక్ష్మీ" అని పిలిచాను. తలెత్తి ఎక్కడా అని చూస్తూంది. 'యిక్కడ' అన్నాను.

'ఓ నువ్వా! ఏం అత్తా! వస్తానుండు' అంటూ లోపలికి పరిగెత్తింది.

చిన్నపిల్ల లక్ష్మి. పిలిచినా పిలవకపోయినా అతి చనువుగా వస్తుంది. చిన్నపిల్లల కబుర్లు చెపుతుంది. అమాయకమయిన ప్రశ్నలు వేస్తుంది. మాట్లాడకుండా వుంటే 'ఏ అమ్మా! కోపము వచ్చింది' అని తను కూడా కోపంతో ఓమూల కూచుంటుంది. ఎందుకు అలా వున్నారో అని కూడా ఆలోచించలేదు, తెలియదు, పసిహృయం. వ్యధ అంటే ఎరుగదు. అమాయకపు చిలిపి మాటలతో ఎదుటివాళ్ళను తన అమాయక లోకంలోకి తీసుకునిపోతుంది.

'ఎందు కత్తా పిలిచావు? అబ్బ యిక్కడ నుంచున్నావేం? కాళ్ళు కాలుతూంటే!'

నూతి పళ్లెముమీదనుంచి వచ్చి అరుగు మీద కూర్చున్నాము.

'లక్ష్మీ! అత్త సంగతి మర్చిపోయావా?' అంటూ లక్ష్మి ముహంలోకి చూశాను. చక్కగా జడ వేసుకుని, పూలుపెట్టుకుంది. గులాబీ వాయిల్ పావడా, మామిడిపిందెల ఆకుపచ్చని వాయిల్ జాకెట్టు. లక్ష్మిచేతులు రెండూ నా చేతుల్లోకి తీసుకున్నాను.

శ్రీమతి

పి. ప్రభావతీదేవి

'ఎందుకమ్మా రావటం! ఏం మాట్లాడినా మావ కసురుతాడు కానీ!" అంది లక్ష్మి బుంగమూతి పట్టుకుని.

'ఏప్పుడు లక్ష్మీ!' అన్నాను.

'మొన్న కసర్లేదూ! 'అత్త మాట్లాడితే అలా కసురుతావే' అన్నానని.'

'ఏది; యిటుచూడు! మావ కోపపడితే, అత్తకూడా కోప్పడిందా!'

అలా అనేటప్పటికి పక్కున నవ్వేసింది.

'ఫో అత్తా! అలా అన్నా నేమిటి నేను, నువ్వు అలా అనుకుంటే నేను తప్పకుండా వస్తాను.' కోపమంతా పోయింది.

'అలా వున్నావేం అత్తా!' ప్రశ్నార్థకంగా చూసింది నా మొహంలోకి.

లక్ష్మికి అత్త ఎందుకు అలావుందో అని సందేహము వచ్చింది.

'ఏమీలేదు లక్ష్మీ! నీ బొమ్మలపెళ్ళి కబుర్లు చెప్పు; జానకీ నువ్వూ బొమ్మలపెళ్లి చేసేశారా?' 'చేశాం. జానకి ఎలాంటి దనుకున్నావు? పెద్ద - అత్తగార్ని అత్తగార్నని - పెద్దఏంటో గయ్యాళిగా పోట్లాడింది. అత్తగారయితే పోట్లాడా లేమిటి? పోట్లాడి - చివరికి నా బొమ్మల గుడ్డలన్నీ మంచి మంచివి లాగేసుకుంది. నా బొమ్మకి నేను చక్కగా వాయిల్ గుడ్డలుకొని చమ్కీరిబ్బన్లు వేసి కుట్టాను. ఎంతో కష్టపడి తయారుచేసుకున్నాను నా బొమ్మలకని. అన్నీ లాక్కుంది.' అత్తా అదేమిటి వినకుండా! అటుచూస్తా వెందుకు.

'లేదమ్మా! ఎటుచూస్తే యేం! నేను వినకపోతేగా!'

'అయితే నాకేసి చూడవేం? నేను చెపుతూంటే!'

'నువ్వు చెప్పినదంతా చెప్పనా! బొమ్మల పెళ్ళిలోగూడా అత్తగారికి కోపము వచ్చిందికదూ! కోపమువచ్చి తన బొమ్మ కోడలి గుడ్డలన్నీ లాక్కుంది. చూశావా, చెప్పాను.'

'అదేమిటి! ఆ కాస్తేనేమిటి నేను చెప్పింది! ఏం? తల పట్టుకున్నావు? తల నొప్పిగావుందా నేను చెపుతుంటే?'

లక్ష్మి అమాయకప్రశ్న చూస్తే నవ్వు వచ్చింది. బుంగ మూతిపట్టుకుని 'లక్ష్మీ! కోపమువచ్చిందా? చూడు.' నీవు చెప్పే చక్కగా వింటున్నాను.'

'అవునులే! ఎదురుగుండా తలపట్టు కుని వినలేక వింటూ, పైగా చక్కగావింటున్నానుట.' 'అత్తోయ్; ఎవరో వచ్చారు మీఇంటికి' అంటూ లేచి నిల్చుంది లక్ష్మి.

అన్నయ్య వచ్చి బయటనుంచుని చూస్తున్నాడు. అన్నయ్యని చూడంగానే ప్రాణం లేచివచ్చింది.

అన్నయ్యా! లోపలికి రా!'

అన్నయ్య లోపలికివచ్చి దొడ్లో అరుగు మీద కూర్చున్నాడు.

'అన్నయ్యా! యింటిదగ్గర్నుంచేనా?'

'అవును శుభా! యింట్లో ఎవరూ లేరేం?'

లక్ష్మి నాకొంగు పట్టుకుని అలాగే నుంచుంది. లేరు. అత్తయ్య పురాణానికి వెళ్ళింది.' ఏమితోచక లక్ష్మిని పిలిచి కూర్చోబెట్టుకున్నాను.....

'మొన్న మీవాడు పోలిగాడు వచ్చి చెప్పాడు. రామం ఎప్పుడూ యింట్లోనే వుండడుట వచ్చినప్పుడయినా అమిత కోపంగా వుంటాడుట. అంతా మారిపోయాడన్న మాట!' అంటూ బరువుగా ఒక శ్వాసవిడిచాడు.

.....

'అత్తయ్యకి తెలుసా! ఏమంటుంది?'

'అన్నయ్యా! ఎవరు ఏమంటారు! నిర్భాగుల్ని వూరకనే అనాలనిపిస్తుంది.'

'ఏమంటుంది?'

'నాన్న ఏమీ పెట్టటంలేదని కోపం.'

అన్నయ్యమాట్లాడకుండా అలా? కూర్చున్నాడు. ఎవరి నోటా మాట రాలేదు. లోపలికి వెళ్ళాను దీపం పెట్టటానికి. దీపంపెట్టి వచ్చేటప్పటికి లక్ష్మి అన్నయ్య దగ్గరగా కూచుని వుంది. అన్నయ్య లక్ష్మిముహం దగ్గరగా చెవి పెట్టి 'ఏమిటమ్మా!' అంటున్నాడు.

'అదిగో, అత్త వచ్చేసింది. నేను చెప్పను బాబు!' అంది భయంగా నవ్వుతూ.

'ఫరవా లేదు చెప్పు.' అన్నాడు అన్నయ్య లక్ష్మిని బుజ్జగిస్తూ.

'ఏమిటన్నయ్యా?'

లక్ష్మి అన్నయ్యదగ్గర అంత చనువుగా కూచుందేమా అని ఆశ్చర్యం వేసింది.

'ఏం లేదు: ఏదో చెపుతూంది; అత్తని, బామ్మ, మామ.. అని ఏమిటో చెపుతూంది అతి రహస్యంగానూ; ఇంతలో నువ్వు వచ్చావు. చెప్పటం మాని వేసింది.'

లక్ష్మి ముహం చూశాను. నాకేసిభయంగానూ, సిగ్గుగానూ చూస్తూ నవ్వుతూంది.

'తన విషయం ఎవరికయినా చెపితే, కోప్పడుతుంది అత్త'

'అదిగో! బామ్మవస్తూంది.' అందిలక్ష్మి.

అత్తయ్య లోపలికి వచ్చింది. 'ఏ' అత్తయ్యా! కులాసేనా!' అన్నాడు అన్నయ్య.

'నువ్వుట్రా! ఏం యిలా వీచిందిగాలి?.

'అదేమిటత్తయ్యా అలా అంటున్నావు. యిదేం పరాయిచోటా రాకపోవటానికి?'

'అదేమన్నమాట! పరాయివాళ్ళ నయం కావలసినవాళ్ళు ఎందుకు పనికిరారు' మీ దృష్టిలో మాకన్న పరాయివాళ్ళే ఎక్కువ. మేము ఒక గడ్డిపోచకన్నా కూడా కనా కష్టం.' అత్తయ్య ముఖమంతా కోపంతో ఎర్రగా జేవురించింది.

'లేకపోతే ఏనాడు పనికి వచ్చామురా మీకు. ఒక్కనాడు ఒక్క అనువయినగుడ్డ ఎరుగుదునా వియ్యాల వారింట్లో! పోని వియ్యాలవారిని అటుంచి; చెల్లెలు అని ఒక్కనాడయినా ఒక శుభ్రమైన గుడ్డ పెట్టాడా? పేరుకు గొప్పగా తీసుకు వళ్ళ

"ఏం? తలవట్టుకున్నావు? తల నొప్పిగావుందా నేను చెపుతుంటే?"

టంతోనే సరా? తీసుకువెళ్ళి వంగుకు మర్యాదచెయ్యాలి. ఎంత తిండి పెడితే ఏం? ఏమి చెస్తే ఏం? వంట లక్కగుడ్డలతో సాగే నంపటమా! వెధవతిండి నేను చేసుకు తిననూ! రోజుకు నాలుగుకూరలు, నాలుగు పచ్చళ్ళు ఎన్నయినా చేసుకు తినగలను.'

'అంతకోపమెందుకత్తయ్యా! మాశక్తి నీకు తెలియనిది ఏమన్నావుందా? మాకు వున్నంతలో చేశాము. ఎక్కువ ఎలా చేయగలము చెప్పు. నిజంగా నీకంత కష్టంగావుంటే అలాగే రావటం కూడా తగ్గించుకుంటాము. అంతేగదా!' అన్నాడు మెల్లిగా నవ్వుతూ!

అత్తయ్య మళ్ళీ ఏమీ మాట్లడలేదు. అన్నయ్యని చూస్తే జాలివేసింది. ముఖం చిన్న బుచ్చుకుని కూచున్నాడు. అన్నయ్య వైపుచూసినపుడల్లా 'రావటం తగ్గించుకుంటాము' అనేమాటే అన్నయ్య

ప్రొద్దు పొడువని రాత్రి

ముఖంలో కనిపించసాగింది. అన్నయ్య మళ్ళీ వెళ్ళేవరకూ ఏమీ మాట్లాడలేదు.

రాత్రి అత్తయ్యకీ, అన్నయ్యకీ సావిట్లో పక్కలు వేశాను. భోజనం చెయ్యంగానే వచ్చి పడుకున్నాడు. తెల్లవారి ప్రొద్దునే వెళ్లిపోయాడు, అన్నయ్య వెళ్తుంటే కూడా వెళ్ళాను బయటికి.

'శుభా! వెళ్ళొస్తాను. అత్తయ్యతో చెప్పాను. వినిపించుకోలేదు. లక్ష్మీ కనపడలేదు నాకు.' అన్నయ్య జేబులో చెయ్యి పెట్టుకుని తలవంచుకు అలాగే నిలబడ్డాడు.

'వెళ్తున్నాను. సరేనా' అంటూ నాముహం చూస్తూ నవ్వాడు.

ఆనవ్వులో బాధవుంది. కానీ చెప్పలేదు. అన్నయ్య వెళ్ళిపోతుంటే దిగులనిపించింది. అంతా శూన్యగా కనకిపడింది. అన్నయ్య వెళ్ళిపోగానే లోపలి వచ్చేశాను. నా వస్తు వేదో పోగొట్టుకున్నట్లు కించపడసాగింది మనస్సు. మనసు దేనిమీదకీ పోలేదు. దొడ్లో వెంకి చెంబులు తోముతూంది.

'ఏ అమ్మా! అన్నగారు వచ్చారంట అప్పుడే ఇయ్యెపోయారా?' అని అడిగింది.

'వెళ్ళిపోయినాడు' అని యింట్లోకి వచ్చేటప్పటికి అతయ్య కూరలు తరుక్కుంటూంది. పొయ్యిలో నిప్పు వేసి, బియ్యం కడిగిపడేశాను. చెరువునుంచి వచ్చేటప్పటికి వంట యింట్లోనుంచి మాటలు వినపడ్డాయి. అత్తయ్య, యింకా ఎవరో ఉన్నారు లోపల. ఎవరో నేను గుర్తించలేదు. పని అయినతరువాత మంచంమీద పడుకుని పుస్తకం తెరిచాను. వంటయింట్లో నుంచి కొత్త కంఠం వినపడుతూంది.

'అయితే. అక్కయ్యా! రామం యింకా ఆపిల్లదగ్గరికి పోతున్నాడా? ఎందుకు చెప్పు; పెళ్ళిచేసుకుని కూడా అవస్తలు! పెద్దదానివి; అన్నివిధాల కనిపెట్టుకుని వుంటావు, చేసుకున్న పెళ్ళాన్ని దగ్గర పెట్టుకుని వుండక!'

'ఏమిటోలే, అనుకున్నదంతా యిలా అయింది కదా. కావాలని చేసుకున్నందుకు నా విషయంలో యిలా జరిగింది! యింక వాడికి మాత్రం ఏంనచ్చచెప్పను.

'ఏం? అలా అంటున్నావు?' కొత్త స్వరం ఆశ్చర్యంగా వినపడింది.

'ఓ ముద్దా! ఓ ముచ్చటా! మావియ్యాల వారు యిది పెట్టారని నలుగురికీ చెప్పుకోనక్కర్లేదు. చూడబోతే మాటలు కోటలు దాటుతాయి - యింక యిక్కడ యీవిడ - ఎప్పుడూ ఏడుపే-ఒక్కరోజూ నవుత్వూ సంతోషంగా వుండదు - మాడు ముహం అందమా చందమా—'

'విచారం కాదు పాపం! కాపరం చూస్తే యీ తీరాయను!'

'ఏం? కాపరానికి? యిలా ముహం మాడ్చుక్కూచుంటే ఏమొగుడు కోప్పడ్డు! దానికితోడు వాళ్ళ వాళ్ళ పేరు చెవితే సరి; మంట వాడికి...'

స్పష్టంగా వినపడలేదు తరువాత. రోజులో మొదటిభాగం గడచిపోయింది - చిన్న నవ్వు వచ్చింది. లేచి యిల్లు వూడ్చి కంచం పెట్టుకున్నాను. ఒక్కమాటకూడా మాటాడలేదు అత్తయ్య. మెదలకుండా వేసినవన్నీ తిని వచ్చేశాను. అన్నం తిన్నాను - కానీ - రుచి లేదు - ఆకలిలేదు. అయిపోయింది భోజనం.

సాయంకాలం లక్ష్మీ వచ్చింది. లక్ష్మీ సంతోషాన్ని చూస్తే నాకు కూడా చిన్నపిల్ల నవాలనిపించింది - లక్ష్మీలాగ సంతోషంగా నేను మాత్రం ఎందుకు వుండలేను.

'జడ వేసుకుంటున్నావా?'

'అవును లక్ష్మీ! నీకుకూడా వేస్తానురా'

'నేను వేసుకున్నానుగా?' అంది చిలిపి నవ్వుతో.

'మళ్ళీ వేస్తానురా! బాగుండ లేదు. అంతా రేగిపోయి-' లక్ష్మీ తలవంచుకుని కూర్చుని జడ వేయించుకుంటూంది.

'అత్తా! నువ్వు కూడా రాకూడదూ రోజూ గుళ్ళోకి? చక్కగా నేను స్కూలు నుంచి రాగానే మా అమ్మతో కూడా వెళ్తాను. మా స్నేహితులు కూడా వస్తారు వాళ్ళ అమ్మలతో - కానీ వచ్చి ఒక్కళ్ళు సరిగా వినరత్తా! చిన్నపిల్లలూ వినరూ! పెద్దవాళ్ళు వినరూ! ఏదో మెల్లిగామాటలు చెప్పుకుంటారు వినకుండా! అక్కడికి వచ్చి పురాణంవినకపోతే పాపం కాదూ!'

లక్ష్మీ గిరుక్కున తిరిగి నా ముఖంలోకి చూసింది ప్రశ్నార్థకంగా!

'నీవు వింటావా?' అన్నాను రిబ్బను పెడుతూ!

'నాకు అక్కడక్కడ కథ అర్థం కాకపోతే మా అమ్మని అడుగుతాను. చాలా బావుందత్తా పురాణంలో కథలు!

రిబ్బనుకుచ్చు పెట్టాను. పూలుపెట్టాను. ముఖం ముందరికి తిప్పి చెంపలు దువ్వాను. ముద్దుకొలుపుతూంది ముఖవర్చస్సు. ముఖం దగ్గర చేర్చుకుని ముద్దు పెట్టుకున్నాను.

భర్త సంపాదిస్తున్న మొత్తానికి రెండింతలు ఖర్చు చేసేందుకు ఏళ్ల తరబడి అలవాటు పడిన ఒక యిల్లాలు, అస్తమానం గునుస్తూ వుండేది: చూడండి! అందరూ ఎల్లాంటి భవనాల్లో వుంటున్నారో? మనకొంప చూడండి. ఎంత దరిద్రంగా వుందో. మరొక మంచి యింటికి మారుదాం అంటూ.

ఒకరోజున ఆమె భర్త బరువుగా కాళ్లీడ్చుకొంటూ యింటికివచ్చి "ఏమేవ్! ఇక మనం యింకో యింటికి మార నక్కరలేదు. ఇక్కడే వుండిపోవచ్చు" నన్నాడు.

"ఏం? ఎందుచేత?"

"ఇంటి యజమాని మన భాగానికి అద్దె యివ్వాళ్టినుంచీ రెట్టింపు చేశాడు!"

'ఏం అత్తా వాళ్ళకి పాపం కాదూ?' అని అడిగింది మళ్ళీ.

'వాళ్ళకి తెలుసమ్మా! పాప మేదో, పుణ్య మేదో' ముంగురులు సరిచేశాను. పసిపిల్లలాగ వళ్ళో కూర్చుంది గాజులు సవరిస్తూ.

'ఏమే లక్ష్మీ! ఇంక యింటికి వెళ్ళక్కర్లేదుటే! ప్రొద్దు కూకినా! అయినా పెద్దదానికీ నీకు సావాస మేమిటి? బాగానే వుంది. ఇంక యింటికి వెళ్లు!' అంటూ అత్తయ్య కోపపడుతూ వచ్చింది. లక్ష్మీ నావైపు చూసింది. కొంచెం సేపయిన తరువాత 'వెళ్తాను అత్తా! రేపు వస్తానులే మళ్ళీ!' అని అక్కడే నుంచుంది. నాచెయ్యి పట్టుకుని 'లే' అంది.

'వెళ్లు లక్ష్మీ!' అన్నాను. లక్ష్మీ నవ్వి వెళ్ళిపోయింది.

.....

మరుసటిరోజు శుక్రవారం. తలంటి పోసుకుంటున్నాను - హనుమాయమ్మగారు వచ్చారు. స్నానాల గదిలోకివచ్చి 'అదేమే

అమ్మా వక్కదానివే పోసుకుంటున్నావు!' అంటూ నా చేతులోనుంచి గిన్నె లాక్కుని నురుగు పిసిగిపొయ్యటం మొదలుపెట్టింది.

'ఆ వెంకిచేత పోయించు కోకపోయి నావా? లేకపోతే అత్తయ్యనుపొయ్యమంటే పొయ్యకపోయిందా?' అన్నది వ్యంగ్య ధోరణిలో.

ఆమాటలు అత్తయ్యకు వినపడ్డాయి. 'ఆఁ! అత్తయ్య; అత్తయ్యని అడగటమే! అసలు మాతోటి మాట్లాడుతుందీ? నురుగు పొయ్యమని అడగటానికి! అదీలేదు యిదీ లేదు. మా యిద్దరికీ తప్పటంలేదు మరి యీ యింట్లో వుండటం.'

'అదేమీ లేదమ్మా! పిల్లదగ్గర మంచి నెమ్మదీ, అదీను. పెద్దవాళ్ళతో ఎలా మెసలుకోవాలో అన్నీ తెలుసు. అయినా పెద్దదానివాయను మళ్ళీ నీచేత పోయించు కోట మెందుకనీ.' -యిద్దర్నీ సద్ది చెపుతున్నట్లు.

'ఆ పెద్దదాన్ని. ఆ పెద్దరికమే వుంటే నా నోరిట్లా బయటేపడదు. గయ్యాళి అత్త ననే పేరే వుండదు.'

'అదేమన్నమాట; ఎవరింట్లో లేదు గయ్యాళి అత్త. కోడళ్ళున్న ప్రతి అత్తా గయ్యాళి అత్తే; అత్తాకోడలు అయిన తరువాత ఏదో పోట్లాటరాకుండా వుంటుందా ఏం?'

అత్తయ్యతో మాట్లాడుతూ నన్ను చూసినప్పుడెల్లా నవ్వుతూనే వుంది.

'పసుపు వుందా?'

'యింక నాకేమీ అక్కర్లేదు మీరు వెళ్ళండి.' అన్నాను. పాపం, తెలివిగలది. ఎక్కడ ఎలాంటి మాటలు మాట్లాడాలో తెలుసు. అత్తయ్యతో అవసరము వచ్చినపుడు అత్తయ్య మాటలు, నాదగ్గరకి వచ్చినపుడు నా మాటలు.

సాయంకాలం వెంకి వచ్చింది. రోజూ మూడుగంటలకే పురాణానికి వెళ్లేది అత్తయ్య. కానీ ఆరోజు యింకా బయలుదేరలేదు. ఆవిడని పిల్చుకువెళ్ళటానికి కాబోలు యిద్దరు ముసలమ్మలు వచ్చారు.

'మీ అత్తగారు లేదమ్మా!'

'లోపలవున్నారు రండి.'

లోపలికివస్తూ నా ముఖంలోకి ఒకటే చూడటం, వింతమృగాన్ని చూసినట్లు. అత్తయ్య వాళ్ళనెంతో మర్యాదచేసింది. తులసిచెట్టుదగ్గర కూర్చున్నారు ముగ్గురూ!

వెంకి అంట్లుతోమి యిళ్ళు వూడవటానికి వచ్చింది. దొడ్లోనుంచి మెల్లిమెల్లిగా మాటలు వినపడుతున్నాయి. తరువాత ముగ్గురు బయటికి వచ్చారు. 'నడుస్తూ వుండండి వదినా! చిల్లర పట్టుకువస్తున్నాను' అంటూ అత్తయ్య లోపలికి

చిరంజీవి వి. నిర్మల. ఇటీవల విజయవాడలో నృత్యప్రదర్శన లిచ్చిన బాలిక.

వెళ్ళింది. ముసలమ్మ లిద్దరూ వెళ్తూ వెళ్తూ ఐదు నిమిషాలు నాపై దృష్టి నిగిడ్చి మెల్లిగా బయటికి నడిచారు. అత్తయ్య కూడా వాళ్లతో వెళ్లిపోయింది. వెళ్తూ నావైపుచూసి వెళ్లిపోయింది.

వళ్లంతా జిల జిల లాడింది. ఏదోపాకుతున్నట్లయింది. ఒక్కసారి చూసుకున్నాను ఒళ్ళంతా. అద్దంలో నాముఖం చూసుకున్నాను. ఎందుకు అలాచూశారు? వింతఏమి కనపడలేదు నాలో.

బహుశా నా హృదయంలో ఆవేదనే అంత వికృతంగా కనబడిందేమో.

'అమ్మొ గోరో! యీ బోడెమ్మలిద్దరూ ఎవురో తెలుసా?' అంటూ ఆత్రంగా అడిగింది వెంకి.

తెలియదన్నట్లు తలవూపేను.

'అమ్మో! యీళ్ళే! కొంపలు తీసే రకాలు - వూళ్ళో అందరిగొడవాయీళ్ళకే కావాలి. యెళ్ళేది పురాణానికీనూ-సెప్పుకుండేది లోకంలో గొడవానూ-యిందులో యిలాంటి ముండలే ఆడ పురాణానికి జాత్తీగా యెల్లేది - యిలాంటి ముండలు తప్పితే పనికిరారు అత్తగారికీ' అంది అక్కసంతా వెళ్లబోస్తూ.

'మొన్న సెరువు కాడుండీ, యీళ్లిద్దరూ, అదిగో అనవాయమ్మగారూ - పోగడి మీ మీదే సెప్పుకోటం. కట్టం అనే దీళ్ళకి తెలుత్తేనా? యీళ్ళకికూడా ఏదో తగిలిరావాలి - కూతుళ్ళను మొగుడు తరిమివెయ్యటమో, ఏదోటి - అపుడుగానీ తెల్చిరాదు. యిలాంటి వూసుపోని దరిద్ర పోళ్ళకి - ఛీ! ఎదవబతుకులు-'

ఎందుకమ్మా! యీళ్ళకీనూ!

'వెంకీ! చాలు! యింకవూరుకో, నాకు తెలుసు ఎవరు ఏమనుకునేదీ, వెళ్ళి నీపని చేసుకో' ఏదో భయం భయంగా హృదయం కలవరపడ సాగింది. ఏపక్కచూసినా, నవ్వులు, గుసగుసలు భయాన్ని పెంపొందించ సాగాయి. యిందాకటి ముసలమ్మలు మళ్ళీ చూస్తున్నారు వింత చూపులతో గడ్డంమీద చేతులు పెట్టుకుని, ఓరచూపులతో నవ్వుతున్నారు. అబ్బ! వంటినిండా చెమట - వేసుకున్న జుట్టు ముడి వూడిపోయింది. విసుగుగా - వుంది...

'వెంకీ! నవ్వు వస్తూందా నన్ను చూస్తూంటే!'

'ఎందుకమ్మా! అలా యిదయి పోతావు? మాడు - రోజూ యినటం లా యిలాంటి మాటలు!'

'రోజూ నా చెవులకి పరిపాటయి పోయింది వెంకీ!'

'సరిగదా; రోజూ యినేదానికి యియ్యాల ఎందుకంత దిగాలుపడతావు సెప్పు. లే - జడల్లుకుని కాంత ముగం కడుక్కో! అనుకుంటే అనుకుంటారు. లెక్కేంటి - రోడ్డున పోయే కుక్కలు ఎన్ని మొరగటంలేదు - అంతే.'

'నిజమే నీవన్నది. కానీ ఏం చెయ్యమంటావు వింటూంటే - హృదయమంతా-

★ ప్రొద్దు పొడుచని రాత్రి ★

కారం - చల్లినట్లు మండుతూంది' అన్నాను చెమట తుడుచుకుంటూ.

"శుబొమ్మా! నువు సెప్పాలా యేరే - నాకు తెలీదా యిది? నువ్వు అలా దిగాలు బడి కూకుంటే, నే నెల్లా ఎల్లగలను -?' వెంకి కళ్ళు చెమర్చాయి.

యిందులో నాకేది కొత్త! అత్త ఆరళ్లు - పరుల పరిహాసాలు - వెంకి ఓదార్పులు - లక్ష్మి అమాయకపు మాటలు - జీవితంలో వెలుగుచీకట్లు.

'వెంకీ! నువ్వు వెళ్లు! నన్నుగురించి ఎవరూ చింతించ నవసరంలేదు. వెళ్ళు.'

.....

కార్తీకమాసం చలిగావుంది. నెలరోజులు గడిచిపోయినయ్. తెల్లవారుఝామునఅత్తయ స్నానానికి వెళ్ళినతరువాత వాకిలీ తలుపు వేద్దామని వెళ్ళాను. తలుపు తోసుకుని లోపలికి వచ్చారు....అంత చలిలో - తెల్ల వారు ఝామున - వచ్చేటప్పటికి ఆశ్చ ర్యంగా 'మీరా' అన్నాను. 'ఊఁ-ఏం?' అని లోపలికి వచ్చేరు. మబ్బు బాగా పట్టింది. కొద్దికొద్దిగ చినుకులు పడుతు న్నాయి. అత్తయ్యతో చెప్పాను 'మీ అబ్బాయి వచ్చార'ని.

'లేపకు. చూసానుగానీ, పడుకోనీ.' అంట్లు తోముతున్న వెంకి వెటకారంగా నవ్వింది.

'నొందరగా తోమియ్యవే అంట్లు, పొద్దెక్కుతూంది?' అని బావిదగ్గర కెళ్లింది అత్తయ్య. యింతలో పెద్దవాన వచ్చింది. బావిదగ్గరనుంచి వస్తుంటే పొడుగునా కాలు జారింది, బిందెతోసహా కిందపడింది. చెయ్యి పట్టుకొని లేవదీయబోయాను.

'ముట్టుకోకే; మడికట్టుకుంటేను; అమాంతంవచ్చి అలా ముట్టుకుంటావేం?

'లేవదీసేవమ్మా! యింకా మడేటి!' అని వెంకి అంటూండగానే కొడుకు వచ్చారు. చెయ్యిపట్టుకొని లోపలికి తీసుకు వెళ్లి మంచంమీద పడుకోపెట్టారు.

'అయ్యో, వంటగూడా చెయ్యలేదురా నాయనా! పొద్దున్నే పడ్డాను!' అంటూ కళ్ళు తుడుచుకుంది.

అక్కడే చూస్తూ నుంచున్న వెంకి 'వంటో వంటో అంటా కేంటమ్మా! యింట్లో కోడలుంటే నీకు యింత వండి పెట్టదూ! మరీ సోద్దంగానీ - పడుకో, పడుకో, తగ్గేవరకు కోడలు చేసిపెట్టుద్ది గానీ - ' అంది.

'వుండవే! నువు ఒకదానివి - నీకెందుకు మధ్య - నా గొడవేదో నే పడలేనూ! నీ పనేదో నువ్వు చూసుకోక.'

వెంకి దొడ్లోకి వెళ్ళిపోయింది.

అత్తయ్య కాలునొప్పి మూడురోజులకి తగ్గింది. మూడురోజులు మూడు సంవత్స రాలు - ప్రతిపూట ఒక గండం - భోజనం చెయ్యటమే దుర్లభం - యింక భర్తసంగతి అనూహ్యం - భోజనం సమయం పరమ భీత్కారపు సమయం - మాటే ఒక చెప్పు దెబ్బ - బాగుండలేదని భోజనం విడిచిపోవ టమే ఒక పెద్దశిక్ష - నేనా యింటిలో వుండటమే ఒక మహాపరాధము - మూడో రోజు మధ్యాహ్నం యిద్దరికీ భోజనం వడ్డించాను. అత్తయ్యకి నొప్పి కొంచెం తగ్గి నడవకలుగుతూంది. ఎవ్వరినీ పిలవకుండా కాళ్ళు కడుక్కోటానికి దొడ్లోకి వెళ్ళి మళ్ళీ పడబోయింది. 'శుభా! ఏం చేస్తున్నావు! ఆవిడని చెయ్యి పట్టుకు తీసుకెళ్ళకూడదూ!'

నేను బయటకి వచ్చేటప్పటికి అత్తయ్యని చెయ్యిపట్టుకు తీసుకువస్తున్నారు. కొర కొర చూశారు నావైపు. అత్తయ్య మూలు గుతూ అన్నంముందు కూర్చుంది. ఒక్క ముద్ద కూడా నోట్లో పెట్టుకోలేదు. వేసిన పన్నీ యిటూ అటూ వేసేశారు. అత్తయ్య మెల్లిగా కాస్త కాస్త నంజింది - కొంచెం తిన్నట్లు కొంచెం తిననట్లు.

'ఏమిటీ వంట! నోట్లో పెట్టుకోక్క ర్లేదు!' అన్నమంతా నేలకేసి కొట్టారు. భీకరమైన ఒకే ఒక చూపు - 'మజ్జిగ'. మాట్లాడకుండా మజ్జిగ పోసాను.

'యీపక్కరోజుకీ ఎలాగో సరిపెట్టుకో నాయనా! రేపటినుంచీ నేనే చేస్తాను గానీ...'

అత్తయ్య కూడా మజ్జిగ పోసుకుంది.

వదలివెళ్ళిన కంచాలకేసి చూస్తూ అలాగే నిలబడ్డాను. నల్లపిల్లి వచ్చింది. కనిపించిన అన్నమంతా తృప్తిగా తింది - మూతి నాక్కుంటూ వెళ్ళిపోయింది...

కంచంలో అన్నం పెట్టుకుని మజ్జిగ పోసుకుని లేచాను.

'యింత అన్యాయమా! ఖర్మ! వంట చెయ్యటమే చేతకాదు! యీ యీడుకు నే నెంతపని - ఎంత వంట - ఎవరినయినా చూస్తే ముచ్చటేస్తుంది - ముచ్చటగా వుంటారు. ముచ్చటగా పనిచేస్తారు-ఇంతకీ నా ఖర్మ యిదంతా!'

తలవంపులతో భోజనాలు అయిపోయి నయ్.

పని అంతా పూర్తి చేసుకుని గదిలోకి వెళ్ళాను. చొక్కా తొడుక్కున్నారు. వెనకతిరిగి తలదువ్వుకుంటున్నారు. దుఃఖ మంతా ఒక్కసారి పైకుబికింది.....నే నెందుకు వున్నట్లు? ఎవరికోసం యీ పడి గాపులు...ఆవేశం-దుఃఖం పొర్లివచ్చాయి.

'ఎక్కడికి వెళ్తున్నారు?'

గిర్రున వెనక్కి తిరిగి చురచురచూశారు. మాట్లాడకుండా వెనక్కు తిరిగి తలదువ్వు కుంటున్నారు.

'ఏం? చెప్పండి?'

'ఏం గిరాకీ! చాలాదాకా వచ్చిందే వ్యవహారం?' పళ్ళు పటపటలాడినయ్.

'చేతులు పట్టుకుని అడుగుతున్నాను. నన్నెందుకు యిలా ఏడిపించటం! నే నేం చేశానని నాకింత పెద్దశిక్ష!'

'.....'

'ఎందుకంత కోపం! ఏం చేశాను నాతో మాట్లాడక పోయినా 'మీరే నా సర్వస్వం' అనుకుని వున్నం దుకా! వూళ్లోవాళ్ళు ఎన్ని చెప్పుకుం టున్నా, 'మీరే నా ప్రేమాధిదేవులని' మననం చేసుకుంటున్నందుకా! యిదేనా నా తప్పు.....'

'అడ్డంలే! వెధవ ఏడుపు ముఖం వేసు కుని!' చెయ్య విదల్చుకున్నారు.

'ఏడుపు - మిమ్ములను పెళ్ళిచేసుకున్నం దుకు నాజీవితానికి ఏడుపుకాక నవ్వు ఎలాగ వస్తుంది. ఒక రోజు కూడా నాజీవితంలో సంతోషం లేదు - ఎన్నో అనుకున్నాను - ఎన్నో కలలు కన్నాను-పడవలసిన జాగ్రత్త పడ్డాను-కానీ!...యిప్పుడుకూడా నేనెట్లా నవ్వను? - నా ఆశలన్నీ, నా ప్రయత్నా లన్నీ బూడిదలో పోసిన పన్నీరైనాయి. నేను ఎట్లా నవ్వుతాను, చెప్పండి. నిజంగాచెప్పండి—'

'షటప్!'

చెంప చేత్తో నిమురుకున్నాను. మాట్లాడలేక పోయాను. అపుడే కనుమాపుమేరదాటి వెళ్లిపోయారు. దుఃఖం ఉబికుబికి రాసాగింది. ఆవేశం అణగ లేదు. అత్తయ్య సావిట్లో ఏమీ ఎరగనట్లు పడుకుంది - 'అత్తయ్యా! చూడు - యిలా ఏడుస్తుంటే చెవుల్లో పడలేదా! నీకుకూడా కోపమా అత్తయ్యా! నా గొడవ ఎవ్వరూ పట్టించుకోరా! కావాలని ఒక ఆడపిల్ల గొంతు కోయ్యటం న్యాయమేనా? పెద్ద దానివి నీవైనా చెప్పకూడదా అత్తయ్యా!'

'ఏమిటే గొడవ? ఏమిటీ ఏడుపు? ఎవ రన్నా చూస్తే నవ్విపోయేరు - బాగానే వుంది-లే-లే—'

పమిట దులుపుకుని అత్తయ్య అక్కడ నుంచి లేచి వెళ్లిపోయింది.

నారోదనంతా వ్యర్థమయింది - నాగోలంతా కాకిగోల...అర్థంలేని వ్యర్థ ప్రలాపాలు...

గదిలో మంచంమీద పడుకున్నాను— హృదయమంతా బాధతో నిండిపోయింది. దిండుఅంతా తడిసిపోయింది కన్నీళ్లతో.

తొండ పరుగు పరుగున వచ్చింది ఎక్కడ్నించో. గోడమీదవున్న పురుగుని కొరికి వదలిపోయింది. కాళ్ళు గిలగిల కొట్టుకుంటున్నాయి-మరో ప్రక్కనుంచి గండచీమలు పీకుతున్నాయి - గోడమీద దృశ్యాన్ని చూడలేక మొహం త్రిప్పేసుకున్నాను.

దీపాలు పెడ్తూండగా డాబామీదికి వెళ్ళాను. వళ్ళంతా అమిత తీపుగా వుంది- అబ్బ ఒకటే తీపు - భారమైన అడుగులతో పిట్టగోడమీద కూర్చున్నాను.

'అమ్మా!' అంటూ పైకి వచ్చింది వెంకి.

'.....'

'ఏం సేత్తున్నావమ్మా!'

'.....'

'నాతో సెప్పకూడదా? ఏమయిందో'

'వెంకీ! నే నొకటి అడుగుతాను చెపుతావా?'

'అడుగు?'

'భార్య భర్తతోగానీ, భర్త భార్యతోగానీ ఎపుడూ మాట్లాడకపోతే వారి హృదయాలు ఎట్లావుంటాయి?'

'మాట్లాడకపోతే ఓళ్ళనోళ్ళు పలకరించుకోవాలి. ఎలాగయినా మాట్లాడేటట్టు చేసుకోవాలి.'

'అపుడుకూడా మాట్లాడకపోతే? ఇంక అంతేనా?'

'నాకు తెలుసులే! నువ్వు ఎందుకలా అడుగుతున్నావో- యిలాగే మాకులాన్నయితేనా - వూరుకుంటారా కులపోళ్ళు-నలుగుర్లోనూ పెట్టి సివాట్లెయ్యరా-ఏదోయిదంగా ఆ పిల్లకి దారియ్యరా?' ఆవేశంగా సమాధానం చెప్పింది వెంకి.

'అత్తా!' లక్ష్మి పరుగెత్తుకు వచ్చింది, నా ప్రక్కనే కూచుంది.

బ్యాండు మేళాలతో పెట్రొమాక్స్ లైట్లతో పెళ్ళివారు వూరేగుతున్నారు.

'అత్తా చూశావా? ఎంచక్కా వూరేగుతున్నారో పెళ్ళివారు.'

లక్ష్మిని దగ్గరకి తీసుకుని ముద్దుపెట్టుకున్నాను.

'లక్ష్మీ! నువ్వు కూడా పెళ్ళిచేసుకుంటావా?' అన్నాను బుగ్గలు నిమురుతూ.

'చేసుకోకమ్మా! లచ్చువమ్మా!

ఎందుకొచ్చిన పెళ్ళి! మాయదారిది. మా కులంలో పెళ్ళిచేసుకుంటే తలుపు పందున నలిగినట్లు నలిగిపోవాలిగానీ- పేణానికి సుకం వుండదు - అంతా మాయే - ఒక్కటీ నిజంలేదు. అందరికీ నీతులు సెపుతారుగానీ - ఆళ్ళకి మాత్రం ఒక్కనీతిలేదు.'

.....

'ఏం చేసుకోవుకదమ్మా!'

(53-వ పేజీచూడండి)

ఇదిగో... క్రొత్త "కుమార్"

నేషనల్-ఎకోవారి
నూతన తక్కువ వెలగల
రేడియో



పట్టీ వెల
రు.350/-

5 మల్టీ పర్పస్ రిమ్‌లాక్ వాల్వులు: 3 వేవ్ బ్యాండ్లు; రెండు వేగముల ట్యూనింగు; ఆకర్షణీయమగు కొయ్య మరియు ప్లాస్టిక్ క్యాబినెట్; పూర్తిగా "మాన్సునైజ్‌డ్" నిర్మాణము.

మోడల్ U-193
AD/DC మెయిన్లకు

గమనిక: అనుమతి పొందిన డీలరువద్ద కొన్న నేషనల్-ఎకో రేడియోలకు మాత్రమే ఫ్యాక్టరీ గ్యారంటీ యున్నది. నేషనల్-ఎకోవారి అనుమతిగల డీలరు సర్టిఫికేటును చూడగోరుడు.

నేషనల్-ఎకో

ఫ్యాక్టరీ ప్రతినిధులు.
జనరల్ రేడియో & అప్లయన్సెస్ లిమిటెడ్

1/18, మౌంట్ రోడ్డు, మద్రాసు
36/79, సిల్వర్ జూబిలి పార్క్ రోడ్డు, బెంగుళూరు

బొంబాయి — కలకత్తా — ఢిల్లీ

GRA. 8348

★ దత్తత ★

(25-వ పేజీ తరువాయి)

మీరు విశ్వసిస్తారు కదూ?.....మరి సీత, సావిత్రి గాథలు కల్పితాలు కావంటారు కదూ? వాళ్ళ పెళ్ళిళ్లు ఎప్పుడయ్యాయి? ఏలా చేసుకున్నారు?' ఈ ప్రశ్నలు వేసి సమాధానంకోసం జమీందారుకేసి క్షణం సేపు చూశాడు. సమాధానం రాలేదు. ధర్మయ్య మళ్ళీ ఆరంభించాడు 'అందుకే అంధకాల మన్నాను. అటు పురాణాల కాలం గాక, ఇటు ప్రస్తుతకాలం గాక మధ్యగా ఆడవాళ్ళను మానవులుగా గుర్తించని చెడుకాలం ఒకటి గడిచిపోయింది. దాన్నే నేను అంధకాల మంటాను' అని కాస్త శ్వాస పీల్చుకునేవరకూ ఆగి ఏదో గుర్తువచ్చినట్లుగా 'వినండి' అన్నాడు. ధర్మయ్య. తీవ్రంగా ఆలోచిస్తున్న జమీందారు ధర్మయ్యకేసి శ్రద్ధగా చూశాడు.

'సహగమనంకూడా ఒకనాడు శాస్త్రసమ్మతమై, ధర్మంగా ప్రచారం పొందిందే కదూ?'

'అవును.'

'ఇప్పుడు?'

జమీందారు సమాధాన మివ్వలేదు. ధర్మయ్య తార్కికశక్తిముందు జమీందారు కలిగిన క్రోధావేశం స్తంభించిపోయింది. 'సహగమనం ధర్మంగా శాసించిన శాస్త్రకారులు అష్టవర్షా భవేత్ కన్య అని ఉపదేశాన్నివ్వడానికికూడా ఏమీ సంశయించరు...బాలిక కన్యగా మారి, ఆలోచించుకునే శక్తి వచ్చేవరకూ, ఆమె ఆమోదం లేనిదే పెళ్ళిచేయడం అధర్మమంటాను.'

'బాగుంది. అయితే మీ అమ్మాయి ఆమోదాన్ని అడిగడానికి ఎప్పుడన్నా అభిలషించారా?'

'లేదు'

'ఆడపిల్ల తనకు తానై తండ్రిదగ్గర పెళ్ళి కావాలని కోరడం ఎక్కడన్నా విన్నారా?'

ఈ మాటకు ధర్మయ్య మనస్సులో ఒక ఆలోచన స్ఫురించింది. అనుమానంగా జమీందారుకేసి చూశాడు. జమీందారు లేచాడు. 'మీరు చెప్పింది అసత్యం అని నేను అనలేను కాని వయస్సువచ్చిన ఆడపిల్లల ప్రవర్తన...' అంతటితో ఆగిపోయాడు. ధర్మయ్య ఆశ్చర్యంగా చూస్తూ లేచాడు 'ప్రవర్తన' మళ్ళీ అదేమాట రెట్టించి అడిగాడు ధర్మయ్య.

'అబ్బే! మరేంలేదు. లక్ష్మి చాలా యోగ్యురాలు. అది నేను కాదనను కాని ఆలస్యంచేస్తే ఆడపిల్లల ప్రవర్తన ద్వారా అనేక కుటుంబాలు కళంకితమైన సంగతి మీకు తెలుసు.' అంటూ గంగాధరం ధర్మయ్య దగ్గరగా వచ్చి, భుజంమీద చేయి వేసి 'కావలసినవారల్లో మీరొకరు. అందుకే కబురుపెట్టాను...' అంటూ మెల్లగా భుజం మీద చరచి 'మంచి సంబంధం చూడండి ఏ దన్నా సహాయం కావాలంటే; నేనున్నానుగా...వెళ్లిరండి.'

ధర్మయ్య ఆలోచిస్తూనే మెట్లు దిగాడు. ధర్మయ్యపట్ల జమీందారుకు కలిగిన ఈ అయాచిత ఆదరణకు కారణమేమిటో ధర్మయ్యకు అర్థం కాలేదు.

పరిస్థితుల కనుగుణ్యంగా ప్రమాదం లేకుండా - అపాయంలో కూడా ఉపాయాన్ని ఆలోచించి, హావభావాలతో ఎదుటి వ్యక్తుల మనోనిశ్చయాలను కూడా మరిపించగల సమర్థత ఒక కొందరిలో ఉండటం సహజం. అసలు విషయాన్ని మభ్యపెట్టడంవల్ల వచ్చిన లాభాన్ని గుర్తించిన జమీందారు; తెలివిగానే వ్యవహారాన్ని నడిపించగలిగానని సంతృప్తిగా నిట్టూర్చి, మళ్ళీ సోఫాలోనే కూర్చుండిపోయాడు.

జమీందారుయింటికి వెళ్ళిన ధర్మయ్య కోసం, శాంతమ్మ లక్ష్మి కూడా కనిపెట్టుకు కూర్చున్నారు. రవి యింకా రాలేదు.

వీధి చివరున ధర్మయ్య కనుపించగానే, గుమ్మంలో కూర్చున్న లక్ష్మి శాంతమ్మ లోపలకు వచ్చారు.

ధర్మయ్య వచ్చాడు. శాంతమ్మ అతని మొగం పరిశీలనగా చూసింది. కొంచెం కంగారుకూడా పడింది. 'ఏం జరిగింది' అని ఆతురతగా ప్రశ్నించింది.

ధర్మయ్య శాంతమ్మకేసి చూశాడు. ఆమె ఆందోళనను తగ్గించాలని నవ్వాడు. కాని ఆ నవ్వు ఆనంద సహితంగా లేదు. అయితే అనుకున్నంత అపాయం ఏమీ లేదని శాంతమ్మ కాస్త ఊరటపడింది.

లక్ష్మి వంటగదిలోకి వెళ్ళిపోయింది. ధర్మయ్య గదిలోకి వెళ్ళి, తలపాగా తీసి దండెంమీదవేస్తూ 'శాంతమ్మా' అని పిలిచాడు.

శాంతమ్మ గదిలోకి వచ్చింది.

'అలా కూర్చో' అన్నాడు.

'ఏ మిటన్నయ్యా అదీ' కూర్చోకుండానే అడిగింది.

'మరేమీ కంగారులేదులే - కూర్చో' అన్నాడు మళ్ళీ. శాంతమ్మ కుర్చీప్రక్కగా ఉన్న మంచంమీద కూర్చుంది. ధర్మయ్య కుర్చీమీద కూర్చొని 'అమ్మాయికి పెళ్లి చేయడం మంచిదికదూ' అన్నాడు.

కాదని శాంతమ్మ ఏలా అనగలదు? కాని జమీందారు యింటికి వెళ్లిరావడంలోనే, ఇంత హఠాత్తుగా ఈ నిర్ణయం జరగడం శాంతమ్మకు ఆశ్చర్యం కలిగింది.

'మంచిదే; కాని గంగాధరంగారూ...'

'అదే! ఏదో డబ్బుకూడా సహాయం చేస్తానన్నాడు.'

శాంతమ్మ సంతృప్తిగా నిట్టూర్చింది. 'శుభస్య శీఘ్రం' అనుకుంది మనస్సులో.

'శాంతమ్మా' అని మళ్లీ ధర్మయ్య పిలిచాడు. దగ్గరే ఉండగా మరోసారి యిలా పిలవడం శాంతమ్మకు క్రొత్తే అనిపించింది. ధర్మయ్యకేసి చూసింది. ఏదో చెప్పాలనే ప్రయత్నం అతని మొగంలో కనిపిస్తోంది. పిలచినంత వేగంగా కారణాన్ని చెప్పలేక పోయాడు. కాస్సేపు శాంతమ్మ ఆలా చూసి 'ఏమిటీ?' అని అడిగింది.

'నువ్వు మరోవిధంగా అనుకోకపోతే -' అర్ధోక్తిలోనే ఆగిపోయాడు.

'ఎందుకు దాస్తావ్ అన్నయ్యా! అదేమిటో - చెప్పకూడదూ?' అని నిష్కపటంగా అడిగింది.

'మరేం లేదమ్మా! రవికీ లక్ష్మికీ యీడూ జోడూ - యోగ్యమైన సంబంధంకోసం పడి ఊళ్ళుతిరిగేదానికన్నా - నీ కిష్టమైతే వాళ్లిద్దరికీ పెళ్లిచేద్దామని ఉంది.'

ఆనందాశ్చర్యాలతో శాంతమ్మ మొగం నిండిపోయింది. ఈలాంటి ఊహ చాలా

ప్రొద్దుపొడవని రాత్రి

(17-వ పేజీ తరువాయి)

'నేనేం చేసుకోను. పెళ్లెవరు చేసుకుంటారు?'

ఆ మాటతో వెంకికి యింకా హుషారెక్కింది. 'చేసుకోకమ్మా! హాయిగా పడుకొని, నీఅంతట నువ్వుండు!'

లక్ష్మి ముఖంకేసి చూశాను. ఏమిటో అర్థంగా ఆలోచిస్తూంది.

'పెళ్ళి ఎందుకుచేసుకోవు లక్ష్మి?' అన్నాను.

'అప్పుడు బొమ్మలపెండ్లయితే చేసుకున్నాను గానీ, నిజంగా పెళ్ళివరు చేసుకుంటారు? పెళ్ళిచేసుకుంటే ఎప్పుడూ తత్తగారిచేత, మొగుడిచేత తిట్లు తినాలి.'

'భలేమాటన్నావమ్మా!' అంటూ వెంకి లేచింది. వెంకి వెనకాలే, లక్ష్మికూడా పడుగు వేసింది. ★